# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12సోమవారం09 డిసెంబర్2024    Digital Edition




## వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు
# జీరో నుంచి స్టార్ట్ చేశాం..

ప్రజా గొంతుక డెస్క్ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు.క్రమంలో రాష్ట్రంలో పోలీసు శాఖకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హెూం మంత్రి అనిత చెప్పారు. హనుమంతు వాక వద్ద 17 గదులతో విశాలంగా నిర్మించిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ నూతన ప్రాంగణాన్ని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు తో కలిసి హెూం మంత్రి అనిత నేడు(ఆదివారం) ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ భవనంలో ఏసీపీ కార్యాలయం నిర్మాణం కోసం అదనపు అంతస్తు నిర్మించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. పోలీస్ స్టేషన్ వసతి లోపంతో ఇంతకాలంగా దయనీయ పరిస్థితుల్లో ఉండేదని, ఇప్పుడు విశాల భవనంలోకి మారడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో పోలీస్‌లకు చాలా ప్రాంతాల్లో సరైన వసతి, మెరుగైన వాహనాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ కోసం పోలీస్ శాఖ 2.4 కోట్లు కేటాయించారు. ఉద్యోగులు పోలీసు వెల్ఫేర్ ఫండ్ నుంచి మిగతా 5. 40 లక్షలు విరాళంగా ఇవ్వడం హర్షదాయకమన్నారు. అలాగే భీమిలి నియోజకవర్గంలోని దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఫార్మా సిటికల్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ పోలీస్ స్టేషన్ లో ఫర్నిచర్ కోసం రూ.16 లక్షలు విరాళంగా ఇచ్చారని యాజమాన్యాన్ని అభినందించారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ వద్ద మెరుగైన రహదారి నిమిత్తం జీవీఎంసీ నుండి కోటి రూపాయల మంజూరుకు కృషి చేస్తానన్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, డీఐజీ గోపీనాథ్, డీసీపీ అజిత్, ఏసీపీ అన్నపు నరసింహమూర్తి, సీఐ మల్లేశ్వరరావు, పోలీసు ఉన్నతాధికారులు, పదో వార్డు కార్పొరేటర్ రామలక్ష్మి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ సన్యాసిరావు, వార్డు టీడీపీ, బీజేపీ నాయకులు హాజరయ్యారు.

# అదరగొట్టిన ఎయిర్ షో..




# వీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి..

ప్రజా గొంతుక డెస్క్ ఆకాశం హెూరెత్తింది. ఎటు చూసినా అద్భుత దృశ్యాలే. ట్యాంక్ బండ్ వద్ద ఇసుకవేస్తే రాలనంత జనసమూహం. అదే స్థాయిలో ఎటు తలతిప్పినా ఆకాశంలో విమానాలు.వాటి విన్యాసాలు తిలకించిన ప్రజలు ఆశ్చర్యకితులయ్యారు. భారత్ మాతాకీ జై.. అంటూ నినదిస్తూ.. ప్రజాపాలన విజయోత్సవాలకు స్పెషల్ ఎయిర్ షో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ సర్కార్ కు అభినందనలు తెలిపారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి విజయోత్సవ బహిరంగ సభలలో పాల్గొన్నారు. అయితే నిన్నటి నుండి ప్రజా పాలన ప్రజా విజయోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం ప్రత్యేక ఎయిర్ షో నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి ఆధ్వర్యంలో సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీం హుస్సేన్ సాగర్ పైనుండి ఎయిర్ షో నిర్వహించింది. 9 విమానాలు ఎయిర్ షోలో పాల్గొనగా, ఆ అద్భుత విన్యాసాలను ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షించారు. అసలే ఆదివారం సెలవు దినం కావడంతో ట్యాంకు బండి పరిసరాలు జనసంద్రంతో నిండిపోయాయి. త్రివర్ణ పతాకం కలర్ లో ప్రదర్శనలు సాగగా, ప్రజలు జయహెూ అంటూ నినదించారు.ట్యాంక్ బండ్ వద్ద ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎయిర్ షోను సీఎం రేవంత్ రెడ్డి వీక్షించారు. సీఎం తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎయిర్ షో వీక్షణకు వచ్చిన ప్రజలు సీఎం ను చూసి, సీఎం సార్ థ్యాంక్యూ సార్ అంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముందుగా ఎయిర్ షో లో పాల్గొంటున్న సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీంను సీఎం అభినందించారు.

# తెలంగాణకు రానున్న రాష్ట్రపతి



ప్రజా గొంతుక డెస్క్ భరత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 16వ తేదీన తెలంగాణ కు చేరుకుంటారు. శీతకాల విడిది కోసం ముర్ము 21వ తేదీ వరకు హైదరాబాద్ బొల్లారం రాష్ట్రపతి భవన్ లో బస చేస్తారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. గుంటూరులోని మంగళగిరి ఎయిమ్స్ వైద్య కళాశాల స్నాతకోత్సవానికి ముర్ము హాజరు కానున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎయిమ్స్ సంబంధిత వైద్యాధికారులతో పాటు నగర పాలక, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి ఏర్పాట్ల పై పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి పాల్గొనే సదస్సు ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి కార్యక్రమంలో పాల్గొనే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రపతి మంగళగిరికి చేరుకొని ఎయిమ్స్ లోకి వచ్చే మార్గం, తిరిగి వెళ్లే మార్గంలో అధికారికంగా చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లను సంబంధిత అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు, ప్రముఖుల వాహన పార్కింగ్ ఏర్పాట్ల పై సూచనలు చేశారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం ప్రారంభమైంది. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో కొనసాగుతున్న ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.సందర్భంగా సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తున్నారు.ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఆయా వర్గా ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. హైడ్రా, లగచర్ల ఉదంతాలతో దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్ఠ ఏ విధంగా మసకబారుతున్నది? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై ప్రజల ఎదురుచూపు, నిరసన వంటి అంశాలను సభ దృష్టికి తేవడానికి ఏయే చర్యలు తీసుకోవాలి? వంటి అంశాలపై కేసీఆర్ మార్గనిర్దేశం చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తున్నది.




# తెలంగాణ ప్రజలకి గుడ్ న్యూస్.. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్..!

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సర్కార్ ప్రజలకి ఇచ్చిన హామీలని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది. ఇకపై తెలంగాణలో అత్యంత చౌకగా ఇంటర్నెట్ సేవలు లభించనున్నాయి. టి ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.పథకంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్‌ను ప్రభుత్వం 300 రూపాయలకే ఇవ్వనుంది. ఈ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న టీవీని కంప్యూటర్ మాదిరిగా వినియోగించుకోవచ్చు. దీని ద్వారా టీవీలోనే ప్రత్యేక వెసులబాటును కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. 20 ఎంబిబిఎస్ స్పీడ్‌తో ఇంటర్నెట్ కనెక్షన్ అందివ్వనుంది ప్రభుత్వం. ఇందులో పలు తెలుగు ఓటీటీలు కూడా అందుబాటులో ఉంటాయి.ప్రాజెక్టు తొలి దశలో తెలంగాణ వ్యాప్తంగా 94 మండలాలు, 2,096 గ్రామ పంచాయతీల్లో కమర్షియల్ సేవలు అందించేందుకు వీలుగా ఇప్పటికే పనులు పూర్తయ్యాయి. 30 వేల ప్రభుత్వ సంస్థలను అనుసంధానించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు టీఫైబర్ సంస్థ వేణు ప్రసాద్ వెల్లడించారు. ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ లో భాగంగా తొలిదశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని మద్దూరు, సంగుపేట్, అడవి శ్రీరామ్‌పూర్ గ్రామాల్లో టీ ఫైబర్ ట్రయల్ సేవలను ఈనెల 8న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

## మంత్రి కొండా సురేఖ పై నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నాం

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అక్రమంగా కోడెల విక్రయం జరిగినట్లు మంత్రి కొండా సురేఖ పై వచ్చిన నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం అవుతున్న తప్పుడు వార్తను ఖండిస్తున్నట్లు తెలిపారు.దేవదాయ శాఖ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పై ఓర్వలేక టిఆర్ఎస్ బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీసీ మంత్రి అయిన కొండా సురేఖ పై బురదజల్లే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలని టిఆర్ఎస్ బిజెపి నాయకులకు ఎండి.యూసుఫ్(తబ్బు)హెచ్చరించారు.

## మార్నింగ్‌వాక్‌లోసమస్యలనుఅడిగితెలుసుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఆదివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రాజధాని టీ స్టాల్,సిఎస్ఐ స్కూల్,కూరగాయల మార్కెట్,భూపాల పల్లి రోడ్డు వరకు మార్నింగ్ వాక్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.కూరగాయల మార్కెట్,వీధి వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనీ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్టానికులను నుండి అడిగి తెలుసుకున్నారు.కాలనీల్లో ప్రధానంగా నీటి,డ్రైనేజీ,రోడ్డు,తదితర పనులను,సమస్యలను గుర్తించడం జరిగిందని,ఈ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలి

ప్రజా గొంతుక డిసెంబర్ 8 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

పద్మశాలి ల ఐక్యత, సంక్షేమం, కొరకు పద్మశాలి జాతి బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలిదేవరకొండ పద్మశాలి సంఘంనాయకులుపద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు ఎలాంటి భయం పక్షపాతం లేకుండా తమ అభిప్రాయాలను తెలియజేసి తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులు అన్నారు దేవరకొండ పట్టణంలోని స్థానిక కోదండ రామాలయం బిల్డింగ్ ఆవరణలో శనివారం రోజు పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 200 మంది పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.. పలువురు పద్మశాలి సంఘం సభ్యులు, మరియు యువకులు మాట్లాడి తమ అభిప్రాయాలను తెలియజేశారు.. ఈ సందర్భంగా పలువురు యువకులు, పెద్దలు మాట్లాడుతూ... దేవరకొండ పద్మశాలి సంఘం గత పది సంవత్సరాల నుండి సంఘం నిర్వహించిన పాలకవర్గం వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ... నూతనంగా పద్మశాలి సంఘం కార్యవర్గం కమిటీని ఏర్పాటు చేసుకొనుట కొరకు కొత్త ప్రణాళిక కార్యాచరణ ను రూపొందించుకొని ప్రతి పద్మశాలి కుటుంబం సభ్యులను 18 సంవత్సరాలు నిండిన వారికి సంఘంలో సభ్యత్వం తీసుకొని సంగం ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా, 25 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో పోటీ చేసే విధంగా నియమ నిబంధనలతో పద్మశాలి కుటుంబసంక్షేమం కొరకు ఉపయోగపడేలా ఒక ప్రొఫార్మా తయారు. చేసినట్టు తెలియజేశారు. ఈ ప్రొఫార్మా వివరాలను సంఘం సభ్యులందరి అభిప్రాయాలు, సూచనలను సేకరించి చర్చించిన తర్వాత ఆ మేరకు ఎన్నికల నిర్వహణను నియమించుకుంటే బాగుంటుందని పలువురు పెద్దలు సమావేశంలో సూచించారు... ప్రతి ఒక పద్మశాలి యువకులు, పెద్దలు అందరూ పద్మశాలిల జాతి ఐక్యత కొరకు, పద్మశాలి లందరూ ఒకే కుటుంబంలా ఉండి పద్మశాలి లను అన్ని రంగాలలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు, పద్మశాలి పెద్దలు, మహిళలు, వృద్దులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అతి త్వరలో కార్యాచరణ వివరాలను తెలియజేయడం కొరకు మరొక సమావేశం ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఇటీవలె మరణించిన గుర్రం బుచ్చయ్య, పున్న శ్రీనివాసులు లకు మౌనం పాటించి నివాళిలు అర్పించిన పద్మశాలి సంఘం..పద్మశాలి సంఘం కార్యక్రమం అనంతరం ఇటీవలే మరణించిన పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్రం బుచ్చయ్య, గాంధీనగర్ కాలనీ నివాసి పున్న శ్రీనివాసులు లకు నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్లు అర్పించారు...



## హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:

హన్మకొండ 58 వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయినారు.మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా,యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేసారు.ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మరియు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో నాకు సహకరించిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,టిపిసిసి కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సోషల్ మీడియా వారియర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా నర్సింగ్ యాదవ్ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజ

శ్రీ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములను సన్మానించిన నర్సింగ్ యాదవ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో(రాజమోని రవీందర్ గౌడ్)



శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి ఎం.ఎస్ గార్డెన్ లో కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో నర్సింగ్ యాదవ్ గారి 18వ మహా పడి పూజ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి."స్వామి శరణం అయ్యప్ప" నినాదాల నడుమ భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, "అయ్యప్ప స్వామి భక్తి మార్గం సామాజిక సమానత్వానికి, సనాతన సాంప్రదాయాల ఆచరణకు మార్గదర్శకమవుతుందని, భక్తి ద్వారా ఆధ్యాత్మిక శాంతి లభిస్తుందని" అన్నారు. ఆయన హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను కండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ వేడుకలో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములను నర్సింగ్ యాదవ్ సన్మానించి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు.శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడి పూజ చేసినటువంటి నర్సింగ్ యాదవ్ గురు స్వామిని,మణికంఠ సన్నీ దానం స్వాములు సెల్వ పూల మాలతో సన్మానిచ్చారు.వందలాది అయ్యప్ప భక్తుల సమక్షంలో ఈ మహా పడి పూజ వేడుక విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాజేంద్రనగర్ బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే, మైలార్ దేవుర్ పల్లి కార్పోరేషన్, తోకల.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్ పి. శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్. మహేందర్ రెడ్డి, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ పి సంజయ్ యాదవ్,కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ గురు స్వామి,రాంబాబు గురు స్వామి, శ్రీరాములు గురు స్వామి, రాజు గురు స్వామి, వెంకటేష్ గురు స్వామి,స్వాములు వివేకానంద గురు స్వామి, నర్సింగ్, తోకల శేషిధర్, వినోద్ యాదవ్, ఇతర నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా

సంగిశెట్టి. క్రిస్టఫర్ వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి చేతుల మీదుగా రాష్ట్ర కార్యదర్శిగా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా సంగిశెట్టి క్రిష్టఫర్ ను నియమించడం అలాగే.రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా. మంటి రమేష్.ను.వలిగొండ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరిని, అలాగే మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల విజయలక్ష్మి యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా చేర్యాల సుగుణమ్మను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను ఝూర?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే గుర్తించినట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రాంరెడ్డి,కోశాధికారి చంద్రశేఖర్, ప్రసాద్, మంటి లింగయ్య,మాధవి,గంగ దారి సత్తయ్య, పబ్బు లక్ష్మయ్య,నలబోల్ వెంకటేశం,జోగు యాదయ్య, మొగిలిపాక నరసింహ,నకిరేకంటి నరసింహ,మరి మహేష్, కాడికల్లలింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక, యాదగిరి బృందం,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి మంచిర్యాల్ జిల్లా కన్వీనర్గా

, బీసీ ఉద్యమకారుడు వడ్డేపల్లి మనోహర్ నియమాకం. ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

ఆదివారం సిసిసి ప్రెస్ క్లబ్ నస్పూర్ లో బీసీ రాజ్యాధికార సమితి సమావేశం నిర్వహించినారు ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేష్ హాజరైనారు బీసీ ముద్దుబిడ్డ ఉద్యమకారుడు వడ్డపల్లి మనోహర్ నియమాక ఏకగ్రీవంగా నియమించినారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ బీసీలు సంఘటితంగా హక్కుల సాధన కోసం, రాజ్యాధికారం దిశగా బీసీ ప్రజల లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకముతో జిల్లా కన్వీనర్ గా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తు రానున్న రోజుల్లో సంఘ నిర్మాణాన్ని చేస్తూ,బీసీ డి మాండ్ల సాధనే లక్ష్యంగా మంచిర్యాల జిల్లాలో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయడం కోసము అహర్నిశలు శ్రమిస్తానని, ఈ ఎంపికకు కారణమైన మంచిర్యాల జిల్లా బీసీ మేధావి వర్గానికి మరియు ఉద్యమకారులందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పెట్టం లక్ష్మణ్, రంగు రాజేశం, జన్నారం బీసీ నాయకులు ఆడెపు లక్ష్మీనారాయణ.. తదితరులు పాల్గొన్నారు.



# సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి సబ్ డివిజనల్ అన్ని పోలీస్ స్టేషన్లో ని అధికారులతో డీఎస్పీ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించినారు.ఇట్టి సమీక్ష సమావేశంలో అధికారులకు కేసుల ఇన్వెస్టిగేషన్ లో తగు సూచనలు ఇచ్చి బాధితులకు న్యాయం చేయ్యాలని తెలిపారు.పెండింగ్ కేసులు తగ్గించాలని పోలీస్ ఆధికారులకు సూచించారు.ఈ సమావేశంలో మణుగూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ సతీష్ కుమార్, అశ్వాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి అశోక్, ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు,ఎస్సై రాజ్ కుమార్,కరకగూడెం ఎస్ఐ ఏ రాజేందర్,అశ్వాపురం ఎస్ఐ పి తిరుపతిరావు, బంధిత పోలీస్ స్టేషన్ రైటర్లు డిఎస్పీ ఆఫీస్ సిబ్బంది హాజరైయ్యారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 08:-



కొల్లాపూర్ నియోజక వర్గం లోని పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామనికి చెందిన బొల్లారపు పుల్లన్న యాదవ్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు ధనుంజయ్,కావ్య, ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నంబావి మండలంలోని పెద్దమారు గ్రామానికి చెందిన బగ్గారి నరసింహారెడ్డి, ఆహ్వానం మేరకు మాజీ సర్వీస్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి, పర్ణిక, శివ నారాయణ రెడ్డి, ల రిసెప్షన్ కు హాజరై దంపతులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమలలో బి ఆర్ ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు, సుమన్ గౌడ్,ఉషేన్,బాలస్వామి, ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి



:భీమారం పలివెల్పుల లార్డ్స్ వృద్ధాశ్రమంలో అర్మ్ ఫోర్స్ ఫ్లాగ్ డే సందర్భంగా రెటైర్డ్ ఆర్మీ 28 ఏడి రేంజ్మెంట్ మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానా ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.మాజీ సైనికులు సరిహద్దుల్లో సేవలందించి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నాయిని అభినందనలు తెలిపారు.


# ఇంటింటికిఇంటర్నెట్ సేవలనుటీఫైబర్ద్వారా అందిస్తాం..

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు - ఇంటి నుంచే 150 రకాల పౌర సేవలు అందించేందుకు మీ సేవ యాప్ సిద్ధం

- పైలెట్ ప్రాజెక్టు కింద 3 గ్రామాలలో సేవలు ప్రారంభం- టీ- ఫైబర్ యాప్ ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలను టీ ఫైబర్ ద్వారా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం మంత్రి డి. శ్రీధర్ బాబు హైదరాబాద్ లో టీ - ఫైబర్ యాప్ ను పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తో కలిసి లాంచ్ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామ పంచాయతీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు, అనంతరం మంత్రి శ్రీధర్ బాబు సమీక్షంలో ఐటీ పరిశ్రమల శాఖ మన రాష్ట్రంలో 7,592 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఆజాద్ ఇంజనీరింగ్, ప్రీమియర్ ఎనర్జీస్, గ్లోబల్ ఎన్విరాన్మెంట్, లెన్స్ కార్ట్ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్నాయి.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు అందించే టి-ఫైబర్ యాప్ ద్వారా టెలిఫోన్, ఇంటర్నెట్, కేబుల్ టీవీ , కంప్యూటర్ వంటి అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, వీటిని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు,రాష్ట్రవ్యాప్తంగా ముందస్తుగా 3 పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి టీ ఫైబర్ యాప్, ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ సౌకర్యాలు కల్పించామని, ఇందులో నుంచి వచ్చే అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఈ సేవలు విస్తరిస్తామని అన్నారు. టీ ఫైబర్ ప్రాజెక్టు ద్వారా మొదటి సంవత్సరం 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు బ్రాడ్బ్యాండ్ కనెక్షన్ అందిస్తామని అన్నారు. మీ సేవా ద్వారా 150 రకాల పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా మొబైల్ యాప్ సిద్ధం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో క్యూఎస్కే లను ఏర్పాటు చేయనుందని అన్నారు. షాపింగ్ మాల్స్ మెట్రో స్టేషన్లు సమీకృత కలెక్టరేట్లు, ఇతర ప్రాంతాలు ఇంటరాక్టివ్ క్యూఎస్కే ద్వారా ప్రజల పౌర సేవలు పొందవచ్చని, దరఖాస్తు నింపడం చెల్లింపులు చేయడం సర్టిఫికెట్ ప్రింట్ తీసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు,మీ సేవలో ప్రభుత్వం కొత్త సర్వీసులు చేర్చిందని, పర్యాటకశాఖ హోటల్స్, పర్యాటక ప్యాకేజీల బుకింగ్, దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వయో వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ సర్టిఫికెట్ల జారి, అటవీ శాఖకు సంబంధించి వన్యప్రాణుల బాధితులకు సహాయం కొత్తవి జారి, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు తరలించేందుకు అనుమతులు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పైలెట్ ప్రాజెక్టు కింద ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్, టెలిఫోన్ కనెక్షన్ అందించినందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈఓ నరేందర్, మంథని ఆర్డీవో సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# హమాలి వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




హమాలి ప్రథమ మహా సభను ఏఐటియుసి హనుమకొండ జిల్లా కార్యాలయంలో బాల సముద్రంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వేల్పుల సారంగపాణి అధ్యక్షత వహించారు.ఖమ్మం జిల్లా సిపిఐ కార్యదర్శి పోటు ప్రసాద్,బాలమల్లేశం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తరపున సంతాప సభను బత్తిని సదానందం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు విచ్చేసి మాట్లాడుతూ... ప్రభుత్వం హామాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి,వంద కార్మికులను నివారించి స్థానికులకులకు పని కల్పిటనే వరకు హమాలీ బ్రతుకులు మారుటకై నిరంతరం ఏఐటియుసిలో చేరికలు జరిగాయిలు ఏర్పాటు చేయాలి,ఆధార్ కార్డు లాగ హామాలీలకు గుర్తింపు కార్డు ప్రభుత్వం ఇవ్వాలి,10 సంత్సరాలు నిండిన ప్రతి కార్మికులకు రూ.10,000/- పెన్షన్ ఇవ్వాలి,ప్రమాదవశాత్తు హమాలీలు చనీపోతే రూపాయలు 20,000/- ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి, దహన సంస్కారాలకై సంక్షేమ బోర్డు ద్వారా రూ. 100000/-లు ఇవ్వాలి, అంగ వికలాంగులు అయితే 10 లక్షల రూపాయలు ఇవ్వాలి,మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలి,హామాలీ కార్మికులకు ఇంటి స్థలం 62 గజాలు ఇవ్వాలి,ఇండ్లు,డబుల్ బ్రెడ్ రూమ్ లు కట్టి ఇవ్వాలి,హమాలి కార్మికులకు పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ.సౌకర్యం,హెల్త్ కార్డులు ఇవ్వాలి,హమాలిలకు ప్రభుత్వ సచ్చిడీల క్రింద ఉపాధి కల్పించాలి పై సమస్యలను త్వరలో ప్రభుత్వం చొరవ చేసుకొని పరిష్కరించాలని మహాసభలో డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సి.పి.ఐ.జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్- ధర్మల మూర్తి,సహాయ కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బత్తిని సదానందం,లంక దాసరి అశోక్,ఇల్లందుల రాములు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి వర్కర్స్ సుమారు 200 మంది హాజరైనారు.

# వెలమదొర కుటుంబాల అహంకారానికి తగిన జవాబు ఇస్తాం

కాంగ్రెస్ సీనియర్ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ ఇబ్రహీం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో (షాద్ నగర్



కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ ఇబ్రహీం తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ, ఇటీవల షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య పై జరుగుతున్న నిరాధార ఆరోపణలను ఖండించారు.వెలమదొర కుటుంబానికి చెందిన నాయకులు గత పది ఏళ్లుగా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ, తమ రాజకీయ స్వార్థాలకు కుల వివక్షను ఆయుధంగా మారుస్తున్నారని ఆరోపించారు.పేదింటి బిడ్డ, రజక కులానికి చెందిన వీర్లపల్లి శంకరయ్య ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం కొందరు అగ్రకుల వర్గాలకు జీర్ణించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రాజకీయ కుతంత్రాలతో ఎమ్మెల్యే చేసిన సాధారణ వ్యాఖ్యలను వక్రీకరించి, మొత్తం కులాన్ని కించపరిచినట్టుగా ప్రచారం చేయడం తగదని అన్నారు."గోరంతను కొండంతగా చేసి కడజాతి బిడ్డలను అవమానిస్తే, వెలమ అగ్రకుల అహంకారుల భరతం పడతాం" అని ఆయన తీవ్ర హెచ్చరిక చేశారు. ఈ వ్యవహారంలో పెద్ద కుట్ర ఉందని భావిస్తున్నామని, దానికి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పి.ఏకు ఫోన్ చేసి దుర్భాషలాడిన వ్యక్తిపై సుమోటోగా కేసు నమోదు చేయాలి..ఎమ్మెల్యే శంకరయ్యపై జరుగుతున్న ప్రతికూల ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగం స్పందించాలి."కడజాతి నాయకులకు ఒక న్యాయం, అగ్రకుల నాయకులకు మరో న్యాయమా?" అంటూ ఆయన అసమానతలపై ప్రశ్నించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పెగడపల్లి అభయాంజనేయ స్వామి దేవాలయంలో దండబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొని మణికంటుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,సీనియర్ నాయకులు మార్క విజయ్,నల్లసత్యనారాయణ,డివిజన్ అధ్యక్షులు గాండ్ల స్రవంతి,సుమన్,నిఖిల్,స్వర్ణ,కవిత,మౌనిక,కరుణ,మానసతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మండల అధ్యక్షులుగా గాజుల యాదగిరి నియామకం




వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ వలిగొండ మండల అధ్యక్షులుగా వేములకొండ గ్రామానికి చెందిన గాజుల యాదగిరిని రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల రామ్ రెడ్డి.ప్రసాద్.జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియమించారు ఆదివారం నియామక పత్రం అందజేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/డిసెంబర్ 08:-



చిన్నంబావి మండల సింగిల్ విండో ఛైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, ఆహ్వానం మేరకు వారి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, చింతలపల్లి జగదీశ్వర్ రావు, పగిడాల శ్రీనివాస్, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మందాడి చిదంబర్ రెడ్డి, విద్యా సాగర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్, మరియు యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గర్ల్స్ హాస్టల్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్ /ప్రతినిధి





భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న డిగ్రీ కాలేజ్ పక్కనే ఉన్న బీసీ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వచ్చాయి మరియు అదేవిదంగా గర్ల్ హెూస్టల్లో వాటర్ సమస్య ఉందని %మీాఖీ% మాదిగ స్టూడెంట్ ఫెడరేష్ కీ సమాచారం రాగానే తక్షణమే స్పందించి ఆ బీసీ హాస్టల్కి చేరుకున్న %మీాఖీ% జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని హాస్టల్లో ఉన్న సమస్యలు వార్డెన్ దృష్టికి తీసుకుపోయరు వెంటనే వార్డెన్ స్పందించి ఇకపై విద్యార్థులు తినే ఆహారం లో పురుగులు రాకుండా చుసుకుంటాము ముందు జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు వాటర్ సదుపాయం కల్పించారు పాడైపోయిన మోటర్ ని మంచిగ చేపించేందుకు మెకానిక్ ని పిలిపించారు నీటి సమస్య పరిష్కారం చేపించారు విద్యార్థుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు హాస్టల్ దగ్గరే అక్కడే ఉండి మోటర్ సమస్య పరిష్కారం చేపించాము సమస్య పరిష్కారం చేపించినందుకు విద్యార్థులు ఆనందించారు హాస్టల్ వార్డెన్ జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించారు హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కాగానే విద్యార్థులకు %మీాఖీ% మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పై నమ్మకం కలిగింది అని ఆనందించారు కార్యక్రమంలో %మీాఖీ% మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మరియు %మీాఖీ% జిల్లా నాయకులు రవీన్ కుమార్ అజయ్ మరియు తదితర విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు

వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ఆదివారం శ్రీ కంఠ మహేశ్వరస్వామి బోనాల పండుగ ను గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో, డప్పు చప్పులతో, శివసత్తుల నాట్యాలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కంఠమహేశ్వర స్వామికి కొత్త కుండలో నైవేద్యం తయారుచేసి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జువ్వగాని స్వామి గౌడ్, మార్క సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, జువ్వగాని శ్రీనివాస్ గౌడ్,జువ్వగాని సుమన్ ,బందారపు అనిల్ ,జువ్వగాని భిక్షపతి ,జువ్వగాని లచ్చయ్య,బద్దం నర్సింహా గౌడ్,జువ్వగాని మల్లయ్య గౌడ్,బందారపు నగేష్ ,జువ్వగాని నర్సింహా,జువ్వగాని శ్రీహరి,జువ్వగాని నరేష్ ,బందారపు హరిబాబు,జువ్వగాని రాములు జువ్వాగాని స్వామి,దంతూరి శంకరయ్య,కమ్మంపాటి రమేష్ ,నల్లమాస దయాకర్ ,నల్లమాస ధనుంజయ, మాధ చంద్రయ్య,దంతూరి నర్సింహా,దంతూరి రమేష్ బంధారపు నవీన్ గౌడ్,శ్రీకాంత్ బద్దం శివ,కమ్మంపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

# వంగూరి గంగిరెడ్డికి ఆరైడి రత్న అవార్డు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




కొల్లాపురంలోని రాణి ఇందిరా దేవి జూనియర్ కళాశాల (ఆరైడి) స్వర్ణోత్సవం బ్రహ్మాండంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో సుమారు 2000 మంది పూర్వ విద్యార్థులు, 200 మంది గురువులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యక్తులైన బిట్స్ పిలాని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామ్ గోపాల్ రావు, హార్వార్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జయరాం రెడ్డి, మై హెూమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ దయా సాగర్ రావు, సినీ నటుడు విజయ్ దేవరకొండ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ వేడుకలో షాద్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న వంగూరి గంగిరెడ్డి ప్రత్యేకంగా గుర్తించబడ్డారు. గతంలో కొల్లాపురం రాణి ఇందిరా దేవి కాలేజీలో ఇంటర్ చదివిన వంగూరి గంగిరెడ్డి, వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రతిరోజూ "వంగూరి వాచకం" అనే కవితాత్మక సందేశాలను పోస్ట్ చేసి, వారిని చదివే వారికి స్ఫూర్తినిచ్చారు. ఈ సందేశాలు అనేకమంది విద్యార్థులలో, మిత్రుల మధ్య చర్చలకు ప్రేరణ ఇచ్చాయి. ఆరైడి స్వర్ణోత్సవాల విజయవంతమైన నిర్వహణలో వంగూరి గంగిరెడ్డికి "ఆరైడి రత్న" అవార్డు ఇచ్చి, ఆయన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరైడి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సాయి ప్రసాద్ రావు, కార్యదర్శి మదన్ మోహన్ రావు, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్, చంద్రశేఖర్, విజయ గోపాల్ తదితరులు వంగూరి గంగిరెడ్డిని శాలువాతో, మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమం గడచిన నెల 27, 28, 29 తేదీలలో నిర్వహించబడినట్టు తెలిపింది.

# షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం

ఎమ్మెల్యే శంకర్ స్నేహితుడు, ప్రముఖ రియాల్టర్ సూరి ఔదార్యంషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు బాసటగా రూ. 20 లక్షల విరాళం రియాల్టర్ సూరికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్ప్రజా గొంతుక /షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా భారీ విరాళాలను అందజేస్తున్నారు. దాదాపు పది కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఈ కళాశాల నిర్మాణం చేపట్టబడుతోంది. ఈ సందర్భంగా, ప్రముఖ రియాల్టర్ "శ్రీసూర్య డెవలపర్స్" మేనేజింగ్ డైరెక్టర్ సూరి తన తండ్రి కీర్తిశేషులు కంచి వెంకట సుబ్బయ్య గారి పేరిట రూ. 20 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని షాద్ నగర్ హయ్యర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ ఖాతాలో జమ చేసినట్లు రియాల్టర్ సూరి తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ఈ కళాశాల నిర్మాణం జరుగుతున్నందుకు సూరి అభినందనలు తెలిపారు. "ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపట్టిన సాహసోపేతమైన ప్రాజెక్టు" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రియాల్టర్ సూరి ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. "సూరి చేసిన ఈ విరాళం వల్ల విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందుతాయి. ఇలాంటి దాతలు సమాజానికి ఎంతో అవసరం" అని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. సూరి సేవలను స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమం విద్యా అభివృద్ధికి సమాజం కలసికట్టుగా పని చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది. ఈ సందర్భంగా, రియాల్టర్ సూరిని అభినందిస్తూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల మన్ననలు పొందారు



# చౌదరిగూడ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చౌదరిగూడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



చౌదరిగూడ మండల కేంద్రంలో 5వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. "అతి త్వరలో ఈ కార్యాలయాలన్నీ పూర్తి చేసి మండల వాసుల కష్టాలను తీరుస్తా" అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఉమ్మడి కొందుర్గ్ మండలాన్ని తన నియోజకవర్గంలో ఒక అభివృద్ధి చెందిన మండలంగా తీర్చిదిద్దుతానని శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల అధ్యక్షుడు రాజు,కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు,బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ వైస్ ఎంపీపీలు ఇజాజ్, చంద్రబాబు,మాజీ సర్పంచులు బాలరాజు, సలీం,నాయకులు ఖదీర్, పాపయ్య, గోపాల్, శివ, గోపాల్ రెడ్డి, దామోదర్ తదితరులు.

# అహంకారమా.. కండకావరమా..?

బడుగు వర్గాల ఎమ్మెల్యేపై బలిసిన మాటలు.. ఇది కులాహంకారం కాదా..?

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై ఇటీవల కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంపై తీవ్ర చర్చలు కొనసాగుతున్నాయి. కొన్ని వర్గాలు ఆయనపై వ్యంగ్య వ్యాఖ్యలు, కులపరమైన విమర్శలులిలి చేస్తూ, కుక్కతో పోలుస్తూ వార్తలు ప్రచురించడం తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే పీఏ కు ఫోన్ల ద్వారా బెదిరింపులు వచ్చినట్టు సమాచారం. "ఎమ్మెల్యేను అంతం చేస్తామంటూ" వస్తున్న హెచ్చరికలు పరిస్థితిని మరింత ఉద్రిక్తతగా మారుస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాదాన్ని సద్దుమణిగేలా చేసే ప్రయత్నంలో, "నేను చెప్పిన మాటలను కత్తిరించి తప్పుగా చూపారు.. అయినప్పటికీ వారి మనసు నొప్పించినందుకు బాధపడుతున్నాను. నా వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నాను" అని ప్రకటించారు. అయినప్పటికీ ఈ వివాదం రాజకీయ రంగు పులుముకొని, మరికొందరు "కుల గజ్జితో అహంకారం పోయలేదు, కండకావరం స్పష్టంగా కనిపిస్తోంది" అంటూ మండిపడుతున్నారు. బడుగు వర్గానికి చెందిన ఎమ్మెల్యేపై వ్యక్తిగత దాడులు చేయడం సరికాదని ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మీరు చేస్తే సంసారం, వాళ్లు చేస్తే వ్యభిచారమా?" అంటూ ప్రశ్నిస్తూ, ఇది కేవలం కులపరమైన ద్వేషానికి, అహంకారానికి నిదర్శనం అంటూ మండిపడుతున్నారు. "మనోభావాలు మీ ఒక్కరికే తగలడ్డాయా..? ఇతరులకు ఉండవా?" అని ప్రశ్నించారు. వివాదాస్పద వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నప్పటికీ సమస్య ఇంకా పరిష్కారానికి నోచుకోకపోవడం రాజకీయ దుమారాన్ని రేకెత్తిస్తోంది.

# ఉచిత హెల్త్ క్యాంప్ కి విశేష ఆదరణ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీలో జెడి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జె.డి.ఫౌండేషన్ మరియు అంబికా మొబైల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో స్థానిక నన్నపనేని హైస్కూల్లో,ఖమ్మం శ్రీ సాయి ఈ.ఎ.న్టి హాస్పిటల్ వారిచే హెల్త్ క్యాంప్ కి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ హెల్త్ క్యాంప్ ని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కంభంపాటి సురేష్,ధనికొండ శ్రీనివాస్,ప్రముఖ వ్యాపారస్తులు హార్లిక్స్ సుబ్బారావు ప్రారంభించారు. ఉదయం నుండే పలువురు ప్రజలు ఈ క్యాంప్ నందు పేర్లను నమోదుచేసుకొని, వివిధ రకాల సమస్యల కి డాక్టర్లకి వివరించి,ఈ క్యాంప్ నందే ఉన్న ఉచిత పరీక్షలు, ఎండోస్కోపి,షుగర్ టెస్ట్ లు చేయించుకొని,ఉచితం గా మందు లు కూడా తీసుకున్నారు. 250 మంది కి పైగా ప్రజలు ఇక్కడ పరీక్షలు చేయించుకొని మందులు తీసుకొన్నట్లు జేడీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ క్యాంప్ నందు శ్రీ సాయి ఈ.ఎన్.టి అధినేత డా.సామల అమరనాథ్, స్వయంగా పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా డా. అమరనాథ్ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంప్ విజయవంతం కావడానికి సహకారాన్ని అందించిన జేడీ ఫౌండేషన్ కి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్ కుమార్ కి,అంబికా మొబైల్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామానికి ఇటువంటి మెడికల్ క్యాంప్ లు అవసరం ఉందని,వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబికా మొబైల్స్ అధినేత గొంప సురేష్,జేడీ ఫౌండేషన్ సభ్యులు హన్సి,పవన్ కుమార్,కడాలి నాగరాజు,యూసుఫ్ మియా,రేసు వెంకటేశ్వర్లు,దిలీప్,నాగేశ్వరరావు. లక్ష్మీ ప్రసన్న. తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంప్రథమ వార్షికోత్సవంలో బీఆర్ఎస్ యువనాయకులు వై.రవీందర్ యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




నందిగామ మండలం బుగ్గోనిగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన స్వామివారి పల్లవి సేవల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ సమాజానికి ఒకతుత్తి ఉంచే వేళ అని అన్నారు. హనుమాన్ భక్తుల కోరికలు నెరవేరాలని, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల శ్రేయస్సు కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ వేడుకలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బుగ్గోనిగూడ మాజీ సర్పంచ్ బండి రాజు, పీఏసీఎస్ చైర్మన్ అశోక్, మాజీ చైర్మన్ విఠల్, అలాగే మాజీ సర్పంచులు అశోక్, కుమార్ తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరై ఆధ్యాత్మిక ఉత్సాహంతో పూజలు నిర్వహించారు.



## షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ పై రాజకీయ కుట్ర: బీసీ నాయకుల ఆగ్రహం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై విమర్శలు మరియు రాజకీయ కుట్రల గురించి బీసీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ నాయకుడు తుపాకుల శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన వారికి బీసీలు, గిరిజనులు, దళితులు ఎదుర్కొన్న అప్రతిష్టను గుర్తు చేశారు. అతను ప్రశ్నించారు, "ఈ సమయంలో బీసీల, దళితుల, గిరిజనుల కోసం ఎందుకు ఎవరో ఉత్పత్తి చేసిన వెలమలు, దొరలు రోడ్డుపైకి రాలేదా?"వెలమ దొరలు ప్రభుత్వ విధానాలను విమర్శించే విషయంలో, ఎమ్మెల్యే శంకర్ వారి మాటలు అంగీకరించినప్పటికీ, రాజకీయ కుట్రలు ఏ విధంగా ఎత్తుకున్నాయో చెప్పడం తప్పనిసరి. "పోలీసుల ద్వారా న్యాయాన్ని రక్షించుకోవాలి," అని ఆయన చెప్పారు. ఆయన ప్రస్తావించినట్లుగా, ఎవరి చేతిలో పదేళ్ల పాటు రాష్ట్రం యాజమాన్యం ఉన్నదో, దానికి బాధ్యులెవరు అన్న విషయం ప్రజల ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేకాకుండా, ఈ దురాహంకారం పై పోలీసులు చర్యలు తీసుకోవాలని, రాజకీయ కుట్రలతో కూడిన అసభ్యమయిన మాటలపై కేసులు నమోదు చేయాలని బీసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్న ఏమి సాధించారు

/సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు  జూలకంటి రంగారెడ్డి




చౌటుప్పల్ లో  కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మీడియా సమావేశంలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ  రైతంగం విషయంలో  రైతు రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధర,  బోనస్ విషయంలో రైతులు ఆందోళన గురవుతా ఉన్నారని అన్నారు.ఇంతవరకు  ధరణి  సమస్య  పరిష్కారం  కాలేదని  అన్నారు.  మహిళలకు 2500, సిలిండర్ సబ్సిడీ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం  మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం  పనిచేస్తే  వాళ్లకు పట్టిన గతే వీళ్లకు పడుతుందని అన్నారు. కేంద్రంలోనున్న  బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని అన్ని రంగాలను ధ్వంసం చేస్తుందని ప్రజల మధ్యన మత విద్వేషాలు రెచ్చగొడుతూ  పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ జిల్లా మహాసభలు చౌటుప్పల్ ఉద్యమ కేంద్రంగా జరుగుతా ఉన్నాయని  ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చ, ప్రజా సమస్యలపై తీర్మానాలు  చేసుకొని ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.  కమ్యూనిస్టుల పోరాటాల ద్వారానే  అసమనతో లేని సమాజం వస్తుందని అని అన్నారు.ఈ నెల డిసెంబర్ 15న  చౌటుప్పల్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని డిసెంబర్ 16 17 తేదీలలో  ప్రతినిధుల సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్,  సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,  బట్టుపల్లి అనురాధ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, బండారు నరసింహ, సిపిఎం నాయకులు పల్లె మధు కృష్ణ, రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, ఆదిమూలం నందీశ్వర్,బోయ యాదయ్య పాల్గొన్నారు.



## వేణుగోపాల చారి వివాహ వేడుకలో వధూవరుల్ని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్

బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల యువత అధ్యక్షులు

వేణుగోపాల చారి వివాహ వేడుకలో షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, తాజా మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,మండల నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా, బీఆర్ఎస్ నేతలు వేణుగోపాల చారి వివాహాన్ని అభినందిస్తూ, వారికి అనేక ఆశీస్సులు ఇచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రికార్డు సృష్టించింది.

మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్.
ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిది):



తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% ప్రజల సొమ్మును దోచుకుని దాచుకున్న లక్షల కోట్ల అప్పుల ఊబిలో నుండి తప్పించుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులని ఆయన మండిపడ్డారు.అలాగే రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ప్రజల తలలపై అప్పులు చేసినందుకే ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓట్లతో ప్రజలే బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.మా కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఏడాది పాలనలోనే అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు లోకి తీసుకువచ్చి ప్రజల సమస్యలు తెలిసిన మా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో ముందంజ వేసిన ఘనత మా కాంగ్రెస్ ప్రభుత్వమని మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్ అన్నారు. అలాగే ఒక్కొక్క రైతుకు రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీ, పంట బోనస్,ఉద్యోగాల కల్పన,పెట్టుబడుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రికార్డు సృష్టించ్చింద ని ఆయన అన్నారు.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ ల వరకు ఉచిత విద్యుత్,రూ 21 వేల కోట్ల రుణ మాఫీ,సన్న వడ్లకు 500 రూ బోనస్,55 వేల ఉద్యోగాలు అందించామని ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచిన తెలంగాణ ప్రజలకు అయన ధన్యవాదములు తెలిపారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయ నూతన పాలకమండలి



ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం నూతన పాలకమండల్ని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, సభ్యులు మరియు పట్టణ ప్రముఖుల సమక్షంలో ఏర్పాటు చేయనైనది. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ను కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ఎప్పటిలాగానే తన వంతు పాత్ర నిర్వహిస్తానని అలాగే పట్టణ ప్రముఖులంతా సహకరించి త్వరలో జరగబోయే కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేశారు .అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం ఉపాధ్యక్షులు ఊదరి శ్యాంసుందర్ పుష్కాగుల శ్రీనివాస్ పిల్లలమర్రి మధు సూదన్ ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్ కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్ ప్రచార కార్యదర్శి  తోర్పునూరి మల్లేష్ సంస్కృతి కార్యదర్శి ఎలక రాజు నాగరాజు ( మల్లేష్) కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## జాతీయ స్థాయికి ట్రినిటీ మల్కంబ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



కల్వకుర్తి రామాయణపేట లో జరిగిన రాష్ట్రస్థాయి మల్కాంబ పోటీలలో  30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ముగ్గురు జాతీయ సాయికి ఎంపికయ్యారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక చేయటం జరిగింది. వారిలో అండర్ 17 లో  ఎం సహస్ర ఎస్ శ్రీ హర్ష అండర్ 14 లో కె శ్రీ గణేష్ గెలుపొంది డిసెంబర్ 9 నుండి 13 వరకు మధ్యప్రదేశ్లోని ఉజ్జయినిలో జాతీయస్థాయిలకు బయలుదేరినారు. వారికి ట్రినిటీ విద్యా సంస్థ చైర్మన్ కేవీబీ కృష్ణారావు అభినందించి అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించాలని  ఉద్దేశించి వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని  మంజుల కోచ్ లు గోపాల్, సుమతి పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదం కోసం  పాట్లు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శనం చేసుకోవడం ఒక ఎత్తు అయితే, ప్రసాదం కొనుగోలు చేయటం మరో ఎత్తు అవుతుంది.శని ఆదివారాల్లో దర్శనానికి గంటల తరబడి క్యూలో వేచి ఉండి దర్శనం చేసుకున్నా అనంతరం స్వామివారి ప్రసాదం కొనుగోలు చేయాలంటే నరకయాతన పడాల్సి వస్తుంది. భక్తుల రద్దీ బాగా ఉండే  శని ఆదివారాల్లో కూడా ఒకే కౌంటర్  లో  ఇద్దరితోటే ప్రసాదం టికెట్లు విక్రయించడం వల్ల భక్తులు వేచి ఉండలేక ప్రసాదం క్యూలైన్లలో ఇబ్బందులు.పడుతున్నారు.శని ఆదివారాల్లో వేలాదిగా కదిలి వచ్చే భక్తుల కోసం ఇద్దరిని మాత్రమే ప్రసాదం టికెట్లు ఇవ్వడానికి  పెట్టడంతో ఇబ్బంది తలెత్తుతోంది.భక్తుల రద్దీ ఉండే శని ఆదివారాల్లో ఎక్కువ ప్రసాదాల టికెట్ కౌంటర్ లు,ఎక్కువ ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని భక్తుల కోరుతున్నారు.

## మృతునికుటుంబానికిఆర్థిక సహాయం అందజేసిన మామిడి సత్తిరెడ్డి

వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే సర్వయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సతి రెడ్డి పరామర్శించి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్, యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు, కార్యదర్శి చెన్నారం మహేష్ , మాజీ అధ్యక్షులు మర్ల మల్లేష్, గ్రామ పెద్దలు ముద్దసాని నర్సింహా రెడ్డి,  జక్క నారసింహారెడ్డి, జడిగే నర్సింహా, జక్కుల ముత్యాలు, జక్కుల ఐలయ్య, జక్కుల మల్లేష్, జడిగే ముత్యాలు, జడిగే మల్లయ్య, సింగం లచ్చయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## చింతకాని మండలానికి అంబులెన్స్ కేటాయించాలి.



బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి డిమాండ్........
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

చింతకాని మండలం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని, గతంలో చింతకాని మండల బిజెపి మండల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు చింతకాని మండలానికి అంబులెన్స్ కేటాయించారు. కానీ కేటాయించిన అంబులెన్స్ ను వేరొక జిల్లాకి మరలిస్తున్నారని, చింతకాని మండలం అతి పెద్ద మండలం గ్రామాల సంఖ్య ఎక్కువ జనాభా రీత్యా చింతకాని మండలం అతి పెద్ద మండలంగా ఉంది. కావున చింతకాని మండలానికి కేటాయించిన అంబులెన్స్ ను యధావిధిగా ఉంచాలని, బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి అన్నారు. తక్షణమే అధికారులు ఈ విషయంపై స్పందించి చింతకాని మండలానికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

# ఎన్నో జన్మల పుణ్యఫలమే మానవ జన్మ ఎత్తుతాం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో అదివారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణనను కొల్లు వెంకటేశ్వర్లు - సంధ్య కుమారుడు ఈశ్వర వంశికుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాత మాట్లాడతు ఎన్నో జన్మల పుణ్యఫలమె మానవ జన్మ ఎత్తుతారు ఈ జన్మ ఎత్తిన మానవునికి అయ్యప్ప మాల వేయడం కూడా అందరి సాధ్యం కాదు హరి హారా పుత్రుడు అయ్యప్ప దయ వల్లనే మనము మాల వేసుకుంటున్నము అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,గురుస్వాములు తుర్పటి శంకర్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి అంతటి రాముగౌడ ఉప్పు ఆంజనేయులు గురు స్వామి సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ గుత్తికొండ సుధీర్ కిలారి వెంకటరమణ రాజశేఖర్ ఉస్కగుల నాగరాజుగౌడ్ బొరేం దయాకర్ రెడ్డి తిరందాసు జగన్నాథం కుంటల శశికాంత్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ పాలమకుల అశోక్ కేతరాజు మహేష్ దోర్నాల పాండు కడారి నరసింహ శ్రీను అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్.బి.ఐ సిబిల్ కి సంబంధించి కొత్త నిబంధనలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్బిఐ) సిబిల్‌కి సంబంధించి కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కస్టమర్ల కంప్లైంట్స్ పరిష్కరించడానికి, లోన్ ప్రాసెస్‌లో పారదర్శకతను మెరుగుపరచడానికి ఈ చర్యలు తీసుకుంది. బ్యాంకు లోన్లు, క్రెడిట్ కార్డులు తీసుకోవాలంటే, కస్టమర్‌కు మంచి సిబిల్ ( సివిల్) స్కోర్ అవసరం. అప్పుడే లోన్లు ఈజీగా, తక్కువ వడ్డీ రేట్లకు లభిస్తాయి. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ సిబిల్‌కి సంబంధించి కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. కస్టమర్ల కంప్లైంట్స్ పరిష్కరించడానికి, లోన్ ప్రాసెస్‌లో పారదర్శకతను మెరుగుపరచడానికి ఈ చర్యలు తీసుకుంది. ఈ అప్‌డేట్స్ సిస్టమ్‌ను మరింత మెరుగ్గా చేస్తాయి, కస్టమర్-ఫ్రెండ్లీగా మారుస్తాయి. సివిల్ స్కోర్‌ను మీ ఫైనాన్షియల్ బిహేవియర్‌ని చూపించే రిపోర్ట్ కార్డ్‌గా భావించవచ్చు. సిబిల్ మూడు అంకెల సంఖ్య, 300 నుంచి 900 వరకు ఉంటుంది. మీ క్రెడిట్ హిస్టరీ, రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌ను సమ్మరైజ్ చేస్తుంది. మీ స్కోర్ ఎంత ఎక్కువగా ఉంటే, మీ క్రెడిట్ వర్తీనెస్ అంత మెరుగ్గా ఉన్నట్లు భావించవచ్చు. 2025 జనవరి 1 నుంచి ఆర్‌బీఐ అమలు చేస్తున్న కొత్త రూల్స్, వాటి బెనిఫిట్స్ తెలుసుకుందాం. లోన్ అప్లికేషన్‌ను తిరస్కరిస్తే, బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ తప్పనిసరిగా అందుకు కారణాన్ని కస్టమర్‌కు తెలియజేయాలి. దీంతో కస్టమర్లు తమ క్రెడిట్ వర్తీనెస్‌ను ఏ అంశాలు ప్రభావితం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. భవిష్యత్తులో లోన్ పొందే అవకాశాలను ఎలా మెరుగుపరుచుకోవచ్చనేది కూడా తెలుసుకోవచ్చు. 2025 జనవరి 1 నుంచి క్రెడిట్ స్కోర్‌లు ప్రతి 15 రోజులకు అప్‌డేట్ అవుతాయి.

# జాతీయ స్థాయి పురస్కారాల ప్రధానోత్సవంలో

డాక్టర్ పోతుగంటి వీరాచారి కి కవి రత్న పురస్కారం ప్రధానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



భవాని సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఆదివారం జాతీయ స్థాయి పురస్కారాల ప్రధానోత్సవం, కవి సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్యతిధిగా హాస్య బ్రహ్మ తురిమెళ్ళ శంకర్ నారాయణ సినిగేయ రచయిత మౌనశ్రీ మల్లిక్ జ్యోతి ప్రజ్వలన చేసి కవి సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యంలో కవుల పాత్ర కీలకమని, సమాజ మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. అనంతరం డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ స్వీయ సంపాదకీయంలో వెలువడిన నూరవ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణానికి చెందిన కవి, రచయిత సామాజిక కార్యకర్త డాక్టర్ పోతుగంటి వీరాచారి 100 పుస్తకాలలో 15 సంకనాలలో కవితలు రాశారు. . ఈ సందర్భంగా కవిరత్న పురస్కారంతో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రం, శాలువా, మెమోటో అందజేశారు. ఈ కార్యక్రమంలో భవాని సాహిత్య వేదిక అధ్యక్షులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్,ప్రముఖ హాస్య అవధాని హాస్యబ్రహ్మ తురిమెళ్ళ శంకర్ నారాయణ , ప్రముఖ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్,ప్రముఖ కవి అవధాని డాక్టర్ గంద్ర లక్ష్మణ్ రావ, ప్రముఖ కవి,నటులు శ్రీ సాధనాల వెంకట స్వామి నాయుడు, బుల్లితెర హాస్యనటు లు శ్రీ ఆర్. ఎస్. నందన్, వివిధ రాష్ట్రాల నుండి 120మంది కవులు పాల్గొన్నారు.




# యువజన అద్యున్నతికి పోరాడాలి


ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

పాలక వర్గాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ యువజన అద్యున్నతి కై పోరాడాలని ఏఐఎఫ్ డివైరాష్ట్ర ప్రధాకార్యదర్శి వనం సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట టౌన్ లోని జమ్మికుంటలో జరిగిన ఏఐఎఫ్ డివైసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగా నియామకాలలో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత ను మోసంచేసిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేబాటలో ఉందని ఆరోపించారు. పాలక వర్గాలు ఉద్యోగాల నియామకానికి ఆర్భాటాలు చూపుతున్నారు తప్ప ఆచరణ చూపుతలేరని అన్నారు. తప్పుడు వాగ్దానాలతో యువతను మోసం చేస్తున్నారని పాలక వర్గాల విధానాలకు వ్యతిరేకంగా యువతను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర భావాలు కలిగిన ఏఐఎఫ్ డివై ని విసృతకోసం సభ్యులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎఐసిటియు రాష్ట్ర నాయకులు యస్.కె నజీర్, ఎఐఎడబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు వి.వెంకన్న,యుపియస్ యం జిల్లా కార్యదర్శి ఏపురు సోమన్న తదితరులు మాట్లాడారు. ఏఐఎఫ్ డి వై సూర్యపేట టౌన్ నూతన కమిటీ ఎన్నిక ఎడుగురి తో ఏఐఎఫ్ డివైసూర్య పేట టౌన్ కన్వీనింగ్ కమిటీని సమావేశం ఎన్నుకుంది. కన్వినర్ గా యస్.కె నజీరోధిన్‌కో కన్వీనర్ గా యన్.వైభవ్‌సభ్యులు ఒంగోల్ నరేష్‌కె. ద్వారేష్, నశీర్, మున్నాఫ్,నవీన్ లను ప్రకటించారు.

# అత్యంత ప్రమాదకరంగా మారిన కలకోట రాయన్నపేట రోడ్డు

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



కొంచెం అదుపుతప్పిన వాగులో పడే ప్రమాదం పొంచి ఉంది. టిప్పర్ లారీలు అధిక లోడ్ తో వెళ్ళటమే ప్రధాన కారణం అతివేగంగా ప్రయాణిస్తున్న టిప్పర్ లారీలురోడ్డుకు రావాలంటే భయపడుతున్న కలకోట గ్రామ ప్రజలు బోనకల్ మండలం కలకోట గ్రామంలో రాళ్లవాగు సమీపంలో అత్యంత దారుణంగా రోడ్డు గుంటలు ఏర్పడడం వలన కలకోట గ్రామానికి చెందిన తోటపల్లి చిరంజీవి ఎలక్ట్రిషన్ రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. కొంచెం అదుపు తప్పిన వాగులో పడాల్సిందే ఇలాంటి ప్రమాదాలు అధికం కాకముందే తక్షణమే మరమ్మతులు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలకోట గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు. రాత్రి వేళలో అధిక లోడ్లతో టిప్పర్ లారీలు అత్యంత ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నాయి అదేవిధంగా దుమ్ము అధికంగా గాలి పైకి లేస్తూ వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి దుమ్ము వలన ప్రజలు అనారోగ్యాలపాలవుతున్నారుతక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా నర్సంపేటలో అయ్యప్ప స్వామి పల్లివేట మహోత్సవం

ప్రజా గొంతుక డిసెంబర్ 8 నర్సంపేట



శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని క్షేత్ర బలి,ఉత్సవ బలి, పల్లివేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా: గోగుల రాణా ప్రతాప్ రెడ్డి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లివేట మహోత్సవ కార్యక్రమానికి అధిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి , వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ , నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, హన్మకొండ జిల్లా జీ డబ్ల్యూ ఎం సి 40వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ యువ మోర్చ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్ , నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్ , రేసు శ్రీనివాస్ , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న , రాష్ట్ర మోర్చ అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధ కృష్ణ , జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ ,నర్సంపేట నియోజకవర్గ ప్రభారి కృష్ణ వేణి , మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ఇందు భారతి , వరంగల్ జిల్లా మహిళా మోర్చ నాయకులు సరిత , కళ్యాణి , సంధ్య రాణి ,పట్టణ కౌన్సిలర్ బోడా గొల్య , బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి , మహేందర్ రెడ్డి , రాజు , రాజేందర్ , రంజిత్ అశోక్ ,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు, యువ మోర్చ జిల్లా నాయకులు,నియోజకవర్గ నాయకులు అయ్యప్ప స్వామి భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిసెంబర్ 12న చలో ఇందిరాపార్క్

/జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ్మ

ప్రజా గొంతుక న్యస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ గొర్రెల,మేకల పెంపకం దారుల ముఖ్య కార్యకర్తల సమావేశం జిఎంపిఎస్ మండల కార్యదర్శి అధ్యక్షుతన జరిగింది. జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడత గొర్రెల పంపిణీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు తమ మెనీ ఫెస్టోలో హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా చేస్తుంది. మూడేళ్ల క్రితం గొర్రెల కోసం 80 వేల మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు రూపాయలు 43,750 రూపాయల చొప్పున డీడీలు తీశారు. గొర్రెలు ఇవ్వకుండా గత ప్రభుత్వం మోసం చేసినట్టే నేటి ప్రభుత్వం కూడా మొండి చేయి చూపుతుంది. డిడిలు కట్టిన గొల్ల కురుమలకు గొర్రెలు రాకపోగా అప్పుల పాలయ్యారు. రెండు సంవత్సరాల నుండి నట్టల మందులు అందడం లేదు పశువైద్యశాలల్లో గొర్రెలకు ఎలాంటి మందులు అందుబాటులో లేవు. గ్రామాలలో కుక్కల బెడద చాలా ఉన్నది .రాత్రి వేళల్లో గొర్రెల మందల వద్దకు దొంగలు వస్తున్నారు .దీనికి ప్రభుత్వం చర్య తీసుకోనివాలని జిఎంపిఎస్ డిమాండ్ చేసింది. కార్యక్రమానికి జఎంపిఎస్ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం మండల నాయకులు వేమన గోని బాలరాజు గజ్జి పాండు గడగంటి జంగయ్య ఎర్రగోని మల్లేశం గంగనబోయిన లిక్కయ్య అరిగే బీరప్ప కాసం వెంకటేశం బిక్షపతి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి"

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.రాజేందర్ రెడ్డి

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్: రాష్ట్రాన్ని గత పదేళ్లుగా ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ కుటుంబం పై షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శలు చేసిన మాటలను కావాలనే వక్రీకరించి వైరల్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండేల రాజేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఎమ్మెల్యే శంకర్ విమర్శలు వెలమ సమాజంపై కాకుండా, ప్రత్యేకంగా కేసీఆర్ కుటుంబ పాలనపై మాత్రమే" అని స్పష్టం చేశారు. అయితే, కొందరు కుట్రదారులు ఎమ్మెల్యే మాటలను ముందూ వెనకా కత్తిరించి, అవి సమాజాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, ఎమ్మెల్యే పిఎకు కాల్ చేసి, ఒక శాసనసభ్యుడి గౌరవాన్ని కించపరుస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మాటల వల్ల వెలమ సమాజం బాధపడినట్లు అనిపిస్తే, ఆ వ్యాఖ్యలను తిరిగి తీసుకుంటున్నట్లు హుందాగా ప్రకటించటం తన నిజాయితీకు నిదర్శనం అని బండేల రాజేందర్ రెడ్డి కొనియాడారు. అంతేకాక, ఎమ్మెల్యే శంకర్ పై కావాలని అసభ్య పదజాలాన్ని ఉపయోగించి సోషల్ మీడియాలో పుకార్లు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధిబీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందారు. బోయిని శ్రీనివాస్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అయినాపూర్ ఆశన్న గౌడ్ కోరిక మేరకు వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ తో వచ్చిన రూ.34,000 వేల చెక్కును ఈడిగి ఆశన్న గౌడ్ బాధితుడికి అందజేసినట్టు బీసీ జాతీయ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు నల్లరాజు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, బోయిని రఘు, బుసని వెంకటయ్య, నర్సప్పోల్ల అంజిలయ్య, సాకలి అంజిలయ్య, పిల్లి అంజిలయ్య, సైదుపల్లి అంజిలయ్య, కుమ్మరి దస్తయ్య, మేకల భీమయ్య, పిట్ల చిన్న నర్సింలు, బుసని వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్//



నర్మెట మండలం మచ్చుపహాడ్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పూర్వ విద్యార్థులు 2004-05 10వ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. 20 సంవత్సరాలు పూర్తన సందర్భంగా ఆనాటి స్నేహితులను కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆనాటి ఉపాధ్యాయులను కలవడం, వారితో ఆ రోజులను గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వచ్చిన ఉపాధ్యాయులకు మెమోంటం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది.జీవితంలో జరిగిన సదాకా బాధాకలను స్నేహితులతో పంచుకోవడంతో ఒక్క సారిగా బాధలను మర్చిపోయమన్నారు. మా బ్యాచ్ పాఠశాలకు నేమ్ బోర్డు ను బహుమతిగా ఇచ్చినందుకు సంతోషంగా ఉందని ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్ లు రామకృష్ణ రెడ్డి,గుండేటీ రామచందర్,చింతకింది ప్రభాకర్,గొల్లపల్లి రాజు, కొంపెల్లి అంబేద్కర్,రాయరపు కనుకరాజు లు తెలిపారు.

# పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల మాజీ వైస్ ఎంపీపీ,జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ యాదయ్య గౌడ్ మాతృమూర్తి బంగ్లా అనసూజ (72) అనారోగ్యంతో శనివారం మరణించారు.ఈరోజు ఉదయం డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్తివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన బంటు నర్సింహులు స్వామి తన నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజను గురుస్వామి మల్లీకార్జున్ స్వామితో అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బొంపల్లి గ్రామం మార్మోగింది. ఈ మహా పడిపూజ మహోత్సవానికి ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఆయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తీ గీతాలను ఆలపించారు. తదనంతరం స్వామికి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, తదితరులు పాల్గొన్నరు



# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు.

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ ప్రభుత్వ ఆస్పత్రిని గౌరవనీయులు పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ఆకస్మికంగా ఉదయం 9.30 గంటలకు తనిఖీ చేయగా అక్కడ ఎవ్వరు లేకపోవడంతో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. డీఎంహెచ్వో తో మాట్లాడుతూ 24గంటలు అందుబాటులో ఉండాల్సింది ఇక్కడ అటెండర్ గాని,ఇన్చార్జ్ గాని,నర్సులు గాని ఎవరూ లేకపోవడం ఏంటని ఇక్కడ ఎవరో ఒకరు వచ్చిన తర్వాతనే మిగతా వాళ్ళు వెళ్లాలి కదా అని అంటూ ఇక్కడ నిర్లక్ష్యం వహించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# బాలయ్య కుటుంబానికి అండగా నిలిచిన భవన నిర్మాణ కార్మిక సంఘం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

వీరాంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ సభ్యుడు సాట్ల బాలయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది అందుకు భవన నిర్మాణ కార్మిక సంఘం తరఫున దశదినకర్మ రోజున కుటుంబ సభ్యులను పరమార్శించి కార్మిక సంఘం తరఫున 65 వేల రూపాయలు బాలయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు కానుగు బాలరాజు, గుండెబోయిన అంజయ్య ,చుక్క యాదయ్య ,గౌరవ అధ్యక్షులు బద్రి గాలయ్య, అధ్యక్షులు నందగిరి వెంకటేష్ ,ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మయ్య, కడుపు ముత్తయ్య, కార్యదర్శి లందగిరి యాదయ్య, సహాయ కార్యదర్శి పెద్దిరెడ్డి గోపాల్ కోశాధికారి రేఖ మల్లేష్ ఎర్ర లింగస్వామి ప్రచార కార్యదర్శి మన్నెం నరసింహ భిక్షం పెద్దిరెడ్డి వెంకటేష్, ఆకుల యాదిరెడ్డి కానుగు జంగయ్య ఎర్ర యాదయ్య కానుగు రామలింగస్వామి అంబటి రాంబాబు ఎర్ర విజయ్ కడుపు శివశంకర్ చాట్ల లింగస్వామి కడుపు లింగస్వామి వంగూరి సునీల్, వంగూరి సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మండలం

చిలకనగర్ డివిజన్ ప్రజా గొంతుక ప్రతినిధి 8 డిసెంబర్ 2024

షెడ్యూల్ కులాల సంఘం ఆధ్వర్యంలో పట్టభద్రునికి ఘన సన్మానం బడుగు బలహీన వర్గాలకు చదువే ఒక ఆయుధం:మాస శేఖర్ చిలకనగర్ డివిజన్లో ఉన్నటువంటి సందీప్ భూషణ్ 6 డిగ్రీలు సాధించి ఏడో డిగ్రీ అయినటువంటి న్యాయవాద డిగ్రీ పూర్తి చేసిన సందర్భంగా ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ సేవా సమితి అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. తదానంతరం మాస శేఖర్ మాట్లాడుతూ పీడిత, బడుగు బలహీన వర్గాలకు చదివే ఒక ఆయుధం కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా సందీప్ భూషణ్ న్యాయవాద డిగ్రీ సంపాదించడం ఆనందంగా ఉంది అన్నారు. సందీప్ భూషణ్ మాట్లాడుతూ తనకొచ్చిన అన్ని డిగ్రీల కన్నా న్యాయవాద డిగ్రీ నాకు భిన్నమైనది ప్రత్యేకమైనదని అన్నారు. అదేవిధంగా సామాన్యునికి న్యాయం అందేలా కృషి చేస్తానన్నారు. తన సన్మానించిన షెడ్యూల్ కులాల సేవా సంఘం సభ్యులకు పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు మాస శేఖర్, చిలకనగర్ డివిజన్ షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర. రాములు, సీనియర్ సభ్యులు రామ్ నర్సయ్యకొంగర రామచంద్రం, సుందర్, పురుషోత్తం, అంజన్ కుమార్, దామోదర్, వీరన్న, కొండ్ర లింగస్వామి, స్వామి,ఆంజనేయులు, మంచినీళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సత్కరించిన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సందర్భంగా ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం నందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మినేని కృష్ణ కిలారు మనోహర్ దొడ్డ నాగేష్ హిమామ్దా. రాజశేఖర్ గౌడ్ శ్రావణ్ అశోక్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి

పేటలో నూతనంగా ప్రారంభమైన ఎం.ఎస్.హాస్పిటల్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

సామాన్య, మధ్య తరగతి ప్రజలను గుర్తించి నాణ్యమైన వైద్యాన్ని అందించి వారి మన్ననలు పొందాలని అలీమ్ అత్తార్ మోల్సాబ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఎస్.హాస్పిటల్ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ నిరుపేదలకు ప్రైవేట్ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఆసుపత్రి డాక్టర్ అబీద్ అహ్మద్ మాట్లాడుతూ ఎం.ఎస్. హాస్పిటల్లో 24గంటల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బి.పి. షుగర్, వాంతులు, విరేచనాలు, కీళ్ళనొప్పులు కీళ్ళ వాతము, పాము, తేలు కాటు, ఫీట్స్, దమ్ము, దగ్గు, పాయిజన్ కేసులతో పాటు విషజ్వరాలు, రక్తహీనత, మైగ్రేన్, న్యూమోనియా, అస్తమా, కిడ్నీ స్టోన్స్, జాండిస్, థైరాయిడ్ సమస్యలు, పక్షవాతం, నరాల సంబంధిత కేసులు, గుండె, చాతి సంబందిత కేసులు చూడడం జరుగుతుందన్నారు. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు తమ ఆసుపత్రి 24గంటలు పని చేస్తుందన్నారు. ఆసుపత్రి సేవలను పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్స్ అజీజ్ అహ్మద్, హాఫీజ్, డాక్టర్ ఆనంద్, కాకి కృపాకర్రెడ్డి, బందారు రాజా తదితరులు ఉన్నారు.





# పొత్కపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన...

ఓదెల మండలం పొత్కపల్లి లోని గ్రామ పంచాయతీ

కార్యాలయం లో ఆళ్ళ సుమన్ రెడ్డి సింగిల్ విండో ఛైర్మన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్.పూదరి దత్తాగౌడ్ ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ సహకారంతో ఆదివారం రోజున నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది సుమారు 262 మందికి పరీక్షలు నిర్వహించారు వారిలో 57 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు, వారికి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో వారం రోజుల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆళ్ళ సుమన్ రెడ్డి సింగల్ విండో ఛైర్మన్ తెలిపారు.వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తామన్నారు ఇంకా ఎవరైనా కంటి లో పొరలు ఉంటే నేరుగా సంప్రదించాలన్నారు, ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,లగిశెట్టి వంశీ ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్,గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్కపాటి రాజేష్ కుమార్,రెడ్డి రజినీకాంత్, అంబాల కొమురయ్య,వంగ శ్రీనివాస్,ఆళ్ళ రమణారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి




టి యు సి ఐ డిమాండ్.... ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకుహామీ ఇచ్చిన కార్మిక సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. టి యు సి ఐ డిమాండ్. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన సంక్షేమ పథకాలను హామీలను వెంటనే అమలు చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రేడింగ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ )జిల్లా కార్యవర్గ సమావేశం ఏ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను పెంచుటకు ఇచ్చిన 75జీవోలను వెంటనే విడుదల చేసి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని, అదేవిధంగా గతంలో రావలసిన బకాయాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణ బిల్లును తెలంగాణలో వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంకార్మికులకు రావాల్సిన పాత బకాయాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మోటార్ వర్కర్స్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు చే ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈఎస్ఐ హాస్పటల్ కోసం మంత్రులు ఎంపీలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్ కు రావాల్సిన జీతాలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఢిల్లీ సరిహద్దుల్లో కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని తదిత డిమాండ్ల సాధన కోసం శాంతియుత ఆందోళన పై మోడీ ప్రభుత్వం చార్జీలు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు కే శ్రీనివాసు ఆవుల అశోక్ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య ఎస్కే లాల్మియా ఎ శరత్ పి రామదాసు, గోసు పుల్లయ్య కె పుల్లరావు పేరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా నస్పూర్



మున్సిపాలిటీలో ఆదివారం నాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసినారు అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి ఉద్యమకారులు కేసీఆర్ నాయకత్వాన తెలంగాణ సాధన కోసం ఒకరే ఒకరు బయలుదేరి తెలంగాణ గడ్డమీద పుట్టిన ప్రతి బిడ్డను తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకునేలా చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ ఆనాడు తెలంగాణ సాధన కోసం తెలంగాణ అంతట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం జరిగింది, తెలంగాణ తల్లిని కిరీటంతో, బతుకమ్మతో, మరొక చేతిలో కంకితో, వడ్డానంతో, ఒంటినిండా బంగారంతో, చూస్తుంటే ఒక మహాలక్ష్మి లాగా తెలంగాణ తల్లి కనిపిస్తుంది,అలాంటి రూపకల్పన ఉద్యమ సందర్భంలో పెట్టడం జరిగింది, కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేపు తెలంగాణ తల్లి రూపురేఖల్ని మారుస్తారని చెప్తున్న సందర్భంలో మేము వారిని డిమాండ్ చేస్తున్నాం ఉద్యమ సమయంలో పెట్టినటువంటి తెలంగాణ తల్లిని ఎలాంటి మార్పులు చేర్పులు చేయకుండా యధావిధిగా ఉంచాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బన్న కౌన్సిలర్లు వంగ తిరుపతి,బేర సత్యనారాయణ, కుర్మిళ అన్నపూర్ణ, నస్పూర్ పట్టణ సెక్రెటరీ మెరుగు పవన్ సీనియర్ నాయకులు యువజన నాయకులు,విద్యార్థులు విభాగ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుంది

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కీ. శే. చేగూరి అంజయ్య అనారోగ్యంతో మృతిచేందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమిడి ప్రదీప్ జీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకెప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గం, దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యవర్గం, మాజీ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో 14వ వార్డులో రూ.16 లక్షలతో నిర్మించనున్న డ్రైనేజ్, స్లాబ్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులతో కలిసి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని మూడవ వార్డులో భవన నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పట్టణంలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటి అధిగమించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నామని, పట్టణంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకునేందుకు అధికారులకు తగిన సూచనలు చేశామన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీ, వైద్య సదుపాయాలు, సానిటేషన్ శుభ్రత విషయాల పట్ల మున్సిపల్ అధికారులు సిబ్బంది కృతనిత్యంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్, కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిగా నాగులవంచ తిరుపతిరావు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నాగులవంచ తిరుపతిరావు ఎన్నికయ్యారు. ఆదివారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే,నాగార్జునసాగర్ ఇంచార్జ్ నోముల భగత్ కుమార్ హాలియాలోని ఆయన నివాసంలో నాగులవంచ తిరుపతిరావుకు గుర్రంపోడు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. తనకు గుర్రంపోడు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



ప్రజా గుంతక న్యూస్ మహమ్మదాబాద్ డిసెంబర్ 8
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం

విద్యుత్ షాక్ తో పాడిఆవు మృతి చెందినది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మదాబాద్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పి. మైబు తన ఆవును ఆదివారం ఉదయం మేత కొరకై వదిలాడు. పొలంలో కరెంట్ తీగ తెగి పడడంతో ఆవు మేత మేసుకుంటూ వెళ్లి కరెంట్ తీగను తాకింది. దీంతో షాక్ గురై అక్కడికక్కడే మరణించింది. ఆవు విలువ సుమారు 60 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.


# పోత్కపల్లి లో సీఎం కప్ 2024 గ్రామస్థాయి పోటీలు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం పోత్కపల్లి లో సీఎం కప్ 2024 లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024లో గ్రామస్థాయి పోటీల ప్రారంభోత్సవానికి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాచర్ల మౌనిక పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వై శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణ ఉపాధ్యాయ బృందము మరియు గ్రామ యువ క్రీడాకారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే ముఖ్యమంత్రి యొక్క ఆశయం అని చెప్పడం జరిగింది ఫిజికల్ డైరెక్టర్ వి హరికృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను విశ్వ క్రీడలు అయిన ఒలంపిక్స్ యందు మన తెలంగాణ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచాలి అంటే ఈ విధమైనటువంటి క్రీడలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ఉన్నారని తెలిపారు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వై, శ్రీనివాస్ మాట్లాడుతూ, యువ క్రీడాకారులకు స్వాగతం తెలుపుతూ మన పొత్కపల్లి గ్రామ పంచాయతీ యొక్క క్రీడా స్ఫూర్తిని మండలంలో జిల్లాలో మరియు రాష్ట్రస్థాయిలో క్రీడా స్ఫూర్తిని చూపాలని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ



/ మాచర్ల సంతోష్ కుమార్ కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

ంచౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం వాస్తవ్యులు పుట్ట వీరభద్రయ్య చేనేత కార్మికుడు ఆనారోగ్యముతో అకాల మరణము చెందినాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పుట్ట వీరభద్రం కుటుంబ సభ్యులకు కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ ఆర్థిక సహాయం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చినారు. ఇట్టి కార్యక్రమం లో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పొట్టబత్ని కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి గుర్రం రాఘవేంద్ర, జెల్ల భిక్షపతి, జెల్ల పవన్, జెల్ల భాస్కర్, విజయ్ కుమార్, పెంటి వెంకటేశ్, తాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకే మండల పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి నాగరాజు నాయక్ ..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

బిఆర్ఎస్ పార్టీలో సీనియర్లకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇవ్వడం ఏమిటని బిఆర్ఎస్వి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉద్యమకారుడు వడిత్య నాగరాజు నాయక్ అన్నారు ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడారు నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పార్టీలో సీనియర్ నాయకులను ఉద్యమకారులను గుర్తించకుండా ఒంటెద్దు పోకడలకు పోతున్నారన్నారు దీంతో రాబోయే రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు ఇప్పటికైనా ఉద్యమకారులు లేదా సీనియర్ నాయకులకు పార్టీ అధ్యక్ష పదవిని కట్టబెట్టాలని కోరారు

## పెబ్బేరు మండలం.. శాఖపూర్ వై... గ్రామంలో (తాగునీటి మంచినీళ్ల గుండు బావి)

పైకప్పు జాలి కొరకు ఎమ్మెల్యే


PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PLANNING) WANAPARTHY
Present: Sri Adarsh Surabhi, I.A.S.,
Collector & District Magistrate
Proceedings No.18/CBF/PPF/L.Bs/Sanctions/2021-22, Dated:28-11-2024.
Sub:- Crucial Balancing Fund - 2021-22 - Wanaparthy District Taking up of certain Developmental work under Crucial Balancing Fund Administrative Sanction - Orders - Issued.
Ref:- 1. G.O.Rt.No.263 Planning (IX) Department, Dated: 13-06-2021.
2. G.O.Rt.No.271 Planning (IX) Department, Dated: 21-06-2021.
3. The Mandal Parishad Officer, Pebbair, Lr.No.AS/Drinking Water/2024, Dated:13-11-2024.

ORDER:
Vide reference 1st cited, the Government have sanctioned and released funds of Rs.25.00 Lakhs to Wanaparthy District towards incurring incidental charges in connection with implementation of Palle/Pattana Pragathi Programme under the Scheme 'Crucial Balancing Fund' (CBF) 2021-22.
Vide reference 2nd cited, the Government have authorized the District Collectors to draw the above amount released under Crucial Balancing Fund 2021-22 and also instructed to keep the above funds under the disposal of the Additional Collector (Local Bodies) and instructed to maintain separate accounts to the released funds.
Vide reference 3rd cited, the Mandal Parishad Officer, Pebbair(M) has requsted to accord the administrative sanction for the following (1) work with an Estimated Cost of Rs.3.00 Lakhs while enclosing Line estimates.

(Rs. In Lakhs)

| Sl. No. | Name of the work | Estt. Cost | CBF Fund | Executive Agency |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Repair work to open well at shakapur village of Pebbair Mandal. | 3.00 | 3.00 | Executive Engineer MB (Intra) RWS Wanaparthy |
| | Total | 3.00 | 3.00 | |

Accordingly, Administrative Sanction is hereby accorded for the above one (1) work with an Estimated Cost of Rs.3.00 Lakhs (Rupees Three Lakhs Only) from Crucial Balancing Fund (PPP) of Additional Collector (L.B), Wanaparthy for the year 2021-22and entrusted to the Executive Agency concerned as shown in Col.5 of the Table.
The Executive Agency is instructed to execute the work sanctioned above and shall follow the departmental norms in vogue.
The sanctioned work shall be completed within the sanctioned amount only as no further spillover shall be allowed. The Executive Agency shall maintain an asset Generation register for the work taken up under the Scheme "Crucial Balancing Fund". The Executive Agency shall maintain separate cash book and accounts for the funds released under "Crucial Balancing Fund".
The Executive Agency is instructed to purchase the items as per D.P.C approval rates or GEM rates.
The Executive Agency shall furnish the utilization certificates to the Chief Planning Officer, Wanaparthy in the prescribed format soon after completion of payment is made for the connected work.
The Executive Agency shall produce all relevant records to the audit whenever called for.

Sd/-
District Collector
Wanaparthy

//Attested//
Chief Planning Officer
Wanaparthy

To
The Executive Engineer MB(Intra) RWS Wanaparthy.
The Mandal Parishad Development Officer, Pebbair(M), Wanaparthy.

Scanned with O

మెగా రెడ్డి గారి దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే గారు. కలెక్టర్ గారికి దరఖాస్తు పంపడం జరిగింది... ఇట్టి దరఖాస్తు పై స్పందించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి గారు. అడిషన్ కలెక్టర్ లోకల్ బాడీ నిధుల నుంచి 300000 రూపాయలు ప్రొజిడింగ్ మంజూరు చేయించడం జరిగింది... దరఖాస్తుకు స్పందించి వెంటనే ప్రొజిడింగ్ ఇచ్చిన.. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి అడిషనల్ కలెక్టర్ గారికి ఎమ్మెల్యే మెగా రెడ్డి గారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసిన కావలి గోవింద్ నాయుడు...

## పొత్కపల్లి లో ఉచిత కంటి వైద్యశిబిరానికిభారీ స్పందన...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :





ఓదెల మండలం పొత్కపల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఆళ్ళ సుమన్ రెడ్డి సింగిల్ విండో ఛైర్మన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు నేత్రవైద్య నిపుణులు లయన్.పూదరి దత్తాగౌడ్ ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ సహకారంతో ఆదివారం రోజున నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది సుమారు 262 మందికి పరీక్షలు నిర్వహించారు వారిలో 57 మందికి కంటిలో పొరలు ఉన్నాయని నిర్ధారించారు, వారికి చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో వారం రోజుల్లో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆళ్ళ సుమన్ రెడ్డి సింగల్ విండో ఛైర్మన్ తెలిపారు. వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పిస్తామన్నారు ఇంకా ఎవరైనా కంటి లో పొరలు ఉంటే నేరుగా సంప్రదించాలన్నారు, ఈ కార్యక్రమంలో నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్, లగిశెట్టి వంశీ ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్,గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్కపాటి రాజేష్ కుమార్,రెడ్డి రజినీకాంత్, అంబాల కొమురయ్య,వంగ శ్రీనివాస్,ఆళ్ళ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ, శ్రీ చైతన్య పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

జనసేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




నారాయణ, శ్రీ చైతన్య స్కూళ్లలో సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్నారని నారాయణ స్కూలు, శ్రీ చైతన్య స్కూలు సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారని సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నారాయణ స్కూల్ లో మీడియాతో మాట్లాడారు. సెలవు దినాలు లేకుండా స్కూలు నడపడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని, ఆ ఒత్తిడిలను తట్టుకోలేక విద్యార్థులు సూసైడ్లు చేసుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్లో అత్యధిక ఫీజులు తీసుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు అని తెలియజేశారు, ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లలో విద్యార్థు లు రోజు ఒక సూసైడ్ చేసుకుంటున్నారు, మరి ఆ స్కూల్ల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అధికారులు అని ఈ సందర్భంగా అన్నారు. 2009 విద్యాహక్కు చట్టం ఎందుకు తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడం లేదు అని అన్నారు. సెలవు దినాల్లో ఏ తరగతి విద్యార్థులకైనా బోధన తరగతులు జరగవద్దని వారు డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు, ఒక ఫీజు నియంత్రణ లేకుండా వారి ఇష్టానుసారంగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షలలో ఫీజులు వసూలు చేస్తున్నారు, మరి జిల్లా విద్యాశాఖ అధికారి ఏం చేస్తున్నారని వారు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు అందడం లేదు, ఆటస్థలం లేదు, ఫైర్ సేఫ్టీ లేదు, క్వాలిఫైడ్ టీచర్లు లేరు, విద్యార్థులు రెంట్ బిల్డింగ్ లో ఇబ్బంది పడుతున్నారు, ఇటువంటి స్కూళ్లకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో త్వరలో కలెక్టర్ ని కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్, ఆంజనేయులు, జన సేవా సమితి జిల్లా నాయకులు గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంకమీషనర్లను నియమించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు వినతి

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు. రేపు జరిగే శాసనమండలి సమావేశాలలో సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలని ప్రస్తావిస్తానన్నారు. అలాగే అతి తొందరలోనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆర్టిఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా, 30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహం రైతు బిడ్డ రూపంలో ఉంది

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం పీక్స్ కి చేరింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ స్పందించారు. తెలంగాణ తల్లి చేయి హస్తం గుర్తును చూపిస్తుందని బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం తప్పని ఆమె అన్నారు.ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహం రైతు బిడ్డ రూపంలో ఉందని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు.తెలంగాణ తల్లి రవిక ఆరెంజ్, చీర ఆకుపచ్చ కలర్ లో ఉందని.. అంత మాత్రాన బిజెపి కి సంకేతంగా సూచిస్తుందా అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆమె మండిపడ్డారు.గతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాచరిక వ్యవస్థకు అద్దం పట్టేలా రూపొందించారని.. కాంగ్రెస్ మాత్రం సామాజిక తెలంగాణ దృక్పథంతో ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన విజయవంతంగా సాగిందని.. ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు.







## 1 కోటి 31 లక్ష 97 వేల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు...

-ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి పట్టణంలోని 26,27,28 వార్డులల్లో ప్యాకేజి-9 ద్వారా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 1 కోటి 31 లక్షల 97 వేల రూపాయలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ, కల్వర్ట్ ల నిర్మాణాలకు స్థానిక కౌన్సిలర్లతో మరియు నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తనంతనం వార్డుల ప్రజలు, నాయకులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిని దేవుని కుమారులుగా మార్చేందు కే యేసు వచ్చాడు



క్రిస్మస్ సంబురాల్లో అంతర్జాతీయ సువార్తీకులు బ్రదర్ అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

యేసుక్రీస్తు క్రైస్తవ మత వ్యాప్తి కోసం భూలోకానికి రాలేదని ప్రజలందరి పాపాలను తొలగించి వారిని దైవకుమారులుగా మార్చేందుకు వచ్చాడని అంతర్జాతీయ సువార్తీకులు బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు. విశ్వాస ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన క్రిస్మస్ సంబురాల్లో ఆయన క్రైస్తవులను ఉద్దేశించి సందేశమిచ్చారు. యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. ఆయన క్రైస్తవ్యాన్ని వ్యాప్తి చేసేందుకు రాలేదని ప్రజలు మోస్తున్న పాప బారం నుంచి విముక్తి కల్పించేందుకు అందరిని దైవ కుమారులుగా చేసేందుకు వచ్చారన్నారు. అంతకు ముందు ఆరాధన నిర్వహించి ప్రత్యేక ప్రార్ధనలు చేవారు. రెవరెండ్ గుంటూరు బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాస్టర్లు సాల్మన్రాజు, మామిడి సాంసన్, ఎం.ప్రభుదాస్, జాన్మార్క్, గాబ్రియేలు, హజారియా, ప్రేమ్కుమార్, సామేల్ కిరణ్, లాకునాయక్ తో పాటు పెద్ద ఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 08



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలల్లో భాగంగా ఆదివారం రాత్రి భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట అంబేడ్కర్ సెంటర్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభ లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ విజయోత్సవ సభలో పెద్ద సంఖ్యలో మహిళలు,కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కు బోనాలు, ఒగ్గు డోల్లతో ఘనంగా స్వాగతం పలికి సభా స్థలానికి ర్యాలీగా వచ్చారు. అనంతరం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా గెలిచి ఈరోజుతో సంవత్సరం గడిచిందని, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. రూ.2 లక్షల పైకి రుణం ఉన్నవారికి త్వరలోనే మాఫీ అందజేస్తామని తెలిపారు. నిజమైన పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు పైరవీలు చేసే వారిని నమ్మవద్దని అన్నారు అవినీతిపరులను పాతరపెట్టి దొంగలను నమ్మవద్దని ఆడబిడ్డలకు కొత్త రేషన్ కార్డులు, ఆడబిడ్డలకు పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నమని రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అందరిని గెలిపించాలని కోరారు ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వైద్యుల వెంకటరాజు రెడ్డి, శానం కుమారస్వామి మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్,మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలెపల్లి శ్రీనివాసరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, చిందం రవి, మార్కండేయ, మారేపల్లి క్రాంతి,మండల యూత్ అధ్యక్షులు సాదు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 08



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో 108 నూతన అంబులెన్స్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాయంపేట మండల ప్రజలకు ఎన్నికల ముందు 108 అంబులెన్స్ ను ఇస్తానని చెప్పి ఇచ్చిన హామీని ఈరోజు నిలబెట్టుకున్నానని అన్నారు శాయంపేటకు మొదటినుండి అంబులెన్స్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఇప్పటి నుండి ఇక సమస్య ఉండదని అన్నారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ ఎమ్మార్వో కల్వాల సత్యనారాయణ ,ఆశ వర్కర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల: నూతన 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి






ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మహబూబ్ నగర్ జిల్లా ఊరుకొండ మండలం లో శ్రీ హనుమాన్ దేవాలయం వద్ద నూతన 108 వాహనానికి పూజలు నిర్వహించి, స్వయంగా డ్రైవింగ్ చేసి ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ వాహనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర సేవలందించడంలో 108 వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, కొత్త వాహనం అందుబాటులోకి రావడంతో గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని తెలిపారు. అలాగే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు:స్థానిక ప్రజాప్రతినిధులుఆరోగ్య శాఖ అధికారులుగ్రామ ప్రజలు, నాయకులు

## మక్తల్ పడమటి అంజన్నజాతర బ్రహ్మోత్సవాలకు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- మంత్రి కొండా సురేఖ, తిరుపతి రెడ్డి, సినీ హీరో సిద్దు జొన్నలగడ్డకు సైతం ఆహ్వానం



మక్తల్, డిసెంబర్ 8 (ప్రజా గొంతుక):నారాయణపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 15వ తేదీన స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆదివారం మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ప్రాణశచార్యులు దేవాలయ కార్య నిర్వహణ అధికారి శ్యాంసుందర్ ఆచారి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి తదితరులు కలిసి శాలువా కప్పి సత్కరించి, బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించి అవ్వనిచ్చారు. పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రితో పాటు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను సైతం ఆమె నివాసంలో కలుసుకొని సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు. ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డిని సైతం కలిసి ఆహ్వాన పత్రిక అందించగా.. సినీ హీరో, డిజే టిల్లు ఫెమ్ సిద్దు జొన్నలగడ్డకు సైతం జాతర ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని... 15వ తేదీన రథోత్సవం జరగనుందని, జాతర పురస్కరించుకొని సీఎం, మంత్రి , ఇతర నేతలకు ఆహ్వాన పత్రిక అందించి.. హాజరు కావాలని కోరామని తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో నేతలు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, రవి కుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్ , అశోక్ గౌడ్ ,ఆలయ ధర్మకర్త ప్రాణేశా చారి, ఆనంద్ తీర్థాచారి, ఈవో శ్యాంసుందర్ ఆచారి, సత్యనారాయణ, శుభోదయ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న 21 క్వింటాళ్ల పిడిఎస్ రైస్

- పక్క సమాచారంతో వెళ్లి పట్టుకున్న మక్తల్ పోలీసులు



మక్తల్, డిసెంబర్ 8 (ప్రజా గొంతుక న్యూస్)పేద ప్రజలకు అందవలసిన పిడిఎస్ రైస్ పక్కదారి పడుతున్న పక్కన సమాచారాన్ని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి పక్కా సమాచారంతో ఆదివారం తెల్లవారుజామున మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో మాట వేసి %ఖూా 36జ%3067 బొలెరో వాహనంలో తరలిస్తున్న 21 క్వింటాళ్ల ప్రభుత్వ పిడిఎస్ రైసు పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన 21 క్వింటాళ్ల బియ్యం ,వీటి విలువ రూ . 42 వేగా ఉంటాయని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పట్టుకున్న పిడిఎస్ రేసును పోలీస్ వారు డి టి ఎన్ఫోర్స్మెంట్ అయినా గురు రాజారావుకి సమాచారం అందించగా వారు మరియు పౌరసరఫరాల అధికారులు వచ్చి బొలెరో వాహనంలో తరలిస్తున్న పిడిఎస్ రైస్ అని నిర్ధారించి మక్తల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇట్టి బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి ఎవరని విచారించగా అతను కర్ణాటకలోని రాయచూరు జిల్లా మల్కాపురం గ్రామానికి చెందిన వీరేషుగా గుర్తించారు. ఇట్టి వ్యక్తి కృష్ణ, మాగనూరు, మక్తల్ , ఊట్కూర్, మరికల్ పరిసర ప్రాంత గ్రామలలో తక్కువ ధరకు పిడిఎస్ రైసు కొనుగోలు చేసి కర్ణాటక రాష్ట్రానికి దొంగతనంగా తరలించి అదిక దరలకు అమ్ముతున్నాడు. డి టి ఎన్ఫోర్స్మెంట్ గురురాజ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మక్తల్ ఎస్ఐ పి. భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపినారు.